
# న్యాయం

డాక్టర్ పెళ్ళకూరు జయప్రద



“మీరా!”

“మువ్వు... మువ్వు.....”

స్ప్రింగ్‌డోర్ తెరుచుకుని నా గది లోకి అడుగుపెట్టిన వాళ్ళు— వాళ్ళను ఆ స్థితిలో అక్కడ చూసిన నేను కూడా బిత్తరపోయాను.

* * *

“అబ్బ, ఆ బొమ్మ ఎంత బాగుంది గోమతీ!”

“అది మా నాన్నారు ఢిల్లీనుండి తెచ్చారు. నీకు కావాలా, చంద్రా.”

మొదట మాటలోని గర్వం, కొనకు ఆ ‘బొమ్మని ఇవ్వాల్సి వస్తుందేమో’ అనే దిగులుగా మారింది.

“వద్దులే, గోమతీ, ఆ బొమ్మ ఈ అద్దాల బీరువాలోనే బాగుంటుంది.” స్నేహితుని నిరాకరణ గోమతి కెంతో ఆనందాన్నిచ్చింది. చంద్రశేఖర్ కావాలని అడిగే ఉంటే ‘ఇవ్వను’ అనలేని ఆరాధన ఉంది ఆ పిల్లాడిమీద ఆ పిల్లకు.

“ఈ కార్పెట్ ఎంత బాగుందో!”

ఈసారి గోమతి హృదయ పూర్వకం గానే అంది.

“నాన్నగారి నడిగి ఇది నీ కిచ్చేస్తాలే, చంద్రా.”

“అమ్మో, వద్దు. మీ డాడీ కొడతాడు.”

ఈ మారు ఆ పిల్ల కళ్ళనిండా ఆశా భంగం. ‘ఇది బొమ్మకాదు. కాళ్ళక్రింద ఉండే కార్పెట్— లేకపోతేనేం? చంద్ర అంత ఇష్టపడుతున్నాడు. నాన్నగారు ఇచ్చేస్తేనేం?’

ఇంతలోనే ఆ చిన్న మెదడులో మెరుపులా ఆలోచన తట్టినట్టుంది. చెంగున గెంతి చంద్ర చెయ్యి పట్టుకుని లాగుతూ అంది:

‘పోనీ, రా, చంద్రా, డాక్టర్ గారిని అడిగి కొనుక్కుందువుగాని.”

గుండ్రటి కళ్ళను మరింత గుండ్రంగా చేసుకుని చూచాడు చంద్ర.

“భలే దానివే. మా నాన్నగారి దగ్గర డబ్బెక్కడిది?”

“డబ్బు లేకేం. డాక్టర్లంటే గొప్పోళ్ళుగా.”

“ఎవరు చెప్పారు నీకు.”

“సి సెక్షన్‌లో బి. విజయ లేదూ— ఆ పిల్ల చెప్పింది. వాళ్ళ మామ డాక్టరట. ఎప్పుడూ విమానాల్లోనే తిరుగుతాడట.”

పన్నెండేళ్ళ చంద్రశేఖర్ ఆలోచనల్లో పడిపోయాడు.

‘డాక్టర్లంటే గొప్పోళ్ళా! మరి మా నాన్నగారి దగ్గర ఎప్పుడూ డబ్బుండ కుండదూ? అమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ నాన్నని డబ్బు అడుగుతుందేం?’

“ఈ నేల ఇంత నున్నగా జారి పోయేలా ఎలా ఉంటుందో!”

ఏమో, నాకు తెలియదు. పనిమి దేళ్ళ గోమతి కళ్ళనిండా అమాయకత్వం. ఆ అమాయకత్వమంటే చంద్రశేఖరానికి చాలా ఇష్టం.

“మీ అమ్మగారు ఎప్పుడూ పడుకునే ఉంటారేం? పనేమీ చేయరా?”

“ఏమో, నాకు తెలియదు” అంటుం దనుకున్న గోమతి ఆ పిల్లవాడిని నిరాశ పర్చింది.

“అమ్మెందుకు చేయాలి?”

“అదే, మరి మా అమ్మ ఎప్పుడూ పని చేస్తూనే ఉంటుందే....”

“మీకు నౌకర్లు లేరా, పాపం!”

జాలిగా అడుగుతున్న గోమతిని ప్రియంగా చూస్తూ చప్పున ముద్దు పెట్టుకున్నాడు చంద్రశేఖర్.

"ఛీ—ఫో." పారిపోయింది గోమతి.

* * *

కమిలిపోయిన వాళ్ళ ముఖా లింకా అలాగే ఉండగానే క్షణకాలపు నా జ్ఞాపకాల తెరనుండి నేను తేరుకున్నాను.

"కూర్చోండి. కూర్చో, గోమతీ!"

వాళ్ళు కూర్చోలేదు. నా విశాలమైన గది వాళ్ళకు ఎంతో ఇరుగ్గా, ఊపిరాడనట్టుగా ఉన్నట్లు వాళ్ళ కదలికల్లోని అసహనమే తెలుపుతూంది.

"రండి, లోపలికెళ్దాం. అమ్మ మిమ్మల్ని చూస్తే చాలా సంతోషిస్తుంది."

గోమతిలో కదలిక కలిగింది. "డాక్టర్... మేము..." గోమతి అమ్మగారు మధ్యలో కల్పించుకుంది.

"వస్తాం, బాబూ!"

నా ఈ చిన్ని సంభాషణలో నేను వాళ్ళ ఈ స్థితికి కారణాన్ని వెతుకుతున్నాను. వాళ్ళ ముఖాల్లో మారుతున్న భావాల్ని కనిపెడుతూనే ఉన్నాను. నర్స్ వచ్చి "నర్స్ పని కావాలని ఒక అమ్మాయి బయట మీ పిలుపుకోసం ఎదురు చూస్తున్నది" అని చెప్పినప్పుడు ఆ అమ్మాయి స్థానంలో గోమతి ఉంటుందనేది నా కూహించని విషయమే అయినా, నేను తొందరలోనే తేరుకున్నాను. కానీ, నర్సు పని కొరకు దేవిరిస్తూ వచ్చింది నా దగ్గరకేనని తెలిసిన వాళ్ళు ఇంకా ఆ షాక్ నుండి తేరుకోలేదు. పారిపోయిన గోమతి ముఖం వంక చూస్తున్న నాకు


# మీ పాపయొక్క సున్నితంగావుండే రీతిని కాపాడుకునే తీరు




మీ పాప అందరి పాపల్లాంటిది కాదు మరి—అందుకే ఏదో ఒక పౌడర్ కాకుండా, ఓ ప్రత్యేకమైన పౌడర్ కావాలి-అదే జాన్సన్స్ బేబీ పౌడర్.

మీ పాపయొక్క జాలువారే మొగ్గలాంటి మృదువైన వళ్ళంటే మీకు మహా ముద్దు—వంటిపైన ఏ చిన్న కణం పడ్డా అసౌకర్యమే. తేమ గనక వంటిపై చేరి పేరుకుంటే మృదువైన ఆ ఒళ్ళు ఒరుసుకుంటుంది, చిరచిరలాడుతుంది.

సున్నితమైన ఆ లక్షణాలకి అనుగుణమై అద్భుతమైనది. జాన్సన్స్ బేబీ పౌడర్. అది మరీ ప్రత్యేకంగా స్వచ్ఛంగా, మృదువుగా, మెత్తగా వుండేలా తయారు చేయబడింది. జాన్సన్స్ బేబీ పౌడర్‌లో మరింతగాగల తడిని పోగొట్టే లక్షణం వలన, ఆ తడిదనం పోతుంది. దాంతో పాపకు అనువైన అనురాగం అందుతుంది. ఇంతకీ మీ పాపకి మీ స్పర్శే లోకం. జాన్సన్స్ బేబీ పౌడర్ మీ పాపకు చడ్డీ మార్చే సమయంలో మృదువుగా పొడిగా ఉంచుతుంది—స్నానం చేసిన తర్వాత హాయిగా, కులాసాగా అట్టే బెడుతుంది. అది అనురాగంలాంటిది. మీరు చెంతనే వున్నట్టనిపిస్తుంది ఎప్పుడూ—నిజానికి మీరక్కడ లేకపోయినా సరే.

శిశు సంరక్షణపై చిన్న పుస్తకం ఉచితం. ఇది ఇంగ్లీషులోనే లభిస్తుంది. దీనికోసం కన్స్యూమర్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్, జాన్సన్స్ & జాన్సన్స్ లిమిటెడ్, 30, ఫోర్జెట్ స్ట్రీట్, బొంబాయి 400 036, వారికి రాయండి.

**జాన్సన్స్* బేబీ పౌడర్ చల్లగా పొడిగా సౌకర్యంగా**

*Trade Mark © J & J 77

లింటాస్-J&J.9-203 TL

గటం గుర్తుకు రావడం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు.

మా నాన్నగారు డాక్టరు. కాని, సంపాదన పెద్దదేమీ కాదు. వెనక ఆస్తులేమీ లేవు. దానితో మేము మధ్య తరగతిలోనే మిగిలి పోయాము. మా నాన్నగారి కున్న కొద్దిమంది పేషెంట్లలో కృష్ణారెడ్డి ఒకరు. ఆయనకు ఎప్పుడూ ఏదో ఒక నలత ఉంటూనే ఉండేది. ఆయనను చూడడానికి నాన్నగారు వెళుతున్నప్పుడల్లా నేను కూడా వెంట వెళ్ళేవాడిని. అలా నా బాల్యం నుండీ వాళ్ళ వైభోగం, సిరి నన్ను అమితంగా ఆకర్షిస్తూ ఉండేవి. నిగనిగలాడే నేల, అద్దాల బీరువాలు— అందులో బొమ్మలు — విశాలమైన మెట్లు — గాలికి అటు ఇటూ ఎగిరే పలచటి పరదాలు. అవి నన్ను కొన్ని సంవత్సరాల ముందుకు నడిపి నా భవిష్యత్తును ఊహాపథంలో పెంచేవి. అలా అయిదు సంవత్సరాలు గడిచి పోయాయి. నేను మెడిసిన్‌లో జాయిన్ అయ్యాను. హాస్టలు కెళ్ళి పోయాను. అప్పటికి ఆ ఐశ్వర్యం మీద ఆశ్చర్యం, ఆకర్షణ తగ్గి, నాకు అలాంటి ఐశ్వర్యం కావాలనే కోరిక మిగిలిన రోజు అవి. ఆ తర్వాత కృష్ణారెడ్డికి స్వంత మేడ అచ్చిరాక అనారోగ్యంగా ఉందని నమ్మి, అది అమ్మేసి పొలాలు కొన్నారని, ప్రస్తుతం నెలకు రెండు వేల రూపాయల అద్దె ఇంట్లో ఉంటున్నారని విన్నాను. ఆ తర్వాత నాన్నగారు వేరే ఊరికి మకాం మార్చి అక్కడ ప్రాక్టీస్ పెట్టడం, అక్కడ బాగా ప్రాక్టీస్ రావడం జరిగింది. ఆనాడు ఒంటినిండా నగలతో, పాడి పంటల మధ్య లక్ష్మీదేవిలా ఉండే కృష్ణారెడ్డి భార్యను, ఆమె గారాలపట్టి, ఆనాటి నా స్నేహితురాలు, నా జ్ఞాపకాల తెరల మధ్య ఇంకా మిగిలిన గోమతిని ఈ స్థితిలో ఈనాడు చూడడం నాకు సంతృప్తికరమైన విషయమేమీ కాదు.

ఆనాటి సంఘటన ఒకటి ఇప్పటికీ నాకు గుర్తుంది. "నేను డాక్టరు కోర్సు చదువబోతున్నాను, గోమతీ!" అన్నప్పుడు చేటంత ముఖం పెట్టింది పదమూడేళ్ళ గోమతి. "ఛీ పట్నం చంద్రా. నువ్వు పక్కాగా మా నాన్నలా సేద్యం చేసుకో, డాక్టర్‌కు డబ్బు ఉండదు."

ఆ తర్వాత రెండు మూడు సార్లు వాళ్ళింటికెళ్ళాను తను. నాన్నగారు లేకుండా ఏ ఆకర్షణవల్ల ఆ ఇంటికెళ్ళానో ఆనాడు బోధపడక పోతే బోధపడక పోవచ్చు. ఆ తర్వాత వాళ్ళ అడ్రసు తెలియక అల్లాడుతున్న రోజుల్లో ఆ ఆకర్షణ తాలూకు స్పష్టమైన స్వరూపం బోధపడింది. అలా తనకు స్పష్టంగా తెలియకుండానే వెన్నంటుతూ వెళ్ళిన గోమతి ఒక్క క్షణం మళ్ళీ తనకు కనిపించింది. ప్రకృతి ఇచ్చిన మార్పుతో క్రొత్త సొగసులు దిద్దుకున్న గోమతి మరు క్షణంలో మాయమైంది. కాని, ఆ క్షణం ఇంకా తనలో సజీవంగానే నిలిచిపోయింది.

* * *

ఆ తర్వాత కొంత బలవంతంగానే వాళ్ళిద్దరినీ ఇంటికి తీసుకెళ్ళి అమ్మకు చూపించాను. ఆమె వాళ్ళ ఆకారాలు వెంటనే గుర్తించలేక పోయింది. కాని, వాళ్ళ జ్ఞాపకాలింకా ఆమె నుండి జారి పోలేనట్టుంది. ఆప్యాయంగా పలకరించి కూర్చోబెట్టింది. సింధూర హీనమైన ఆమె ముఖం వంక చూస్తూ ఆమె భర్తని గురించి అడగలేక పోయింది. కాని, మిగతా వాళ్ళను పేరుపేరునా క్షేమం అడిగింది. అప్పటికి నిర్లిప్తంగా, అసహనంగా తల ఊపుతున్న ఆమెను నేను గమనిస్తూనే ఉన్నాను. ఆనాటి గోమతి నన్ను మరిచిపోయిందో లేక తన స్థితిని తలచుకొని కించపడిందో నిశ్శబ్దంగా సోఫాలో ఒదిగి కూర్చుంది. ఒక్కసారి కళ్ళెత్తి నావైపు చూస్తుందేమోనని ఆశగా ఎదురు చూసిన నాకు ఆశాభంగమే అయింది. మా అమ్మ [illegible], ఆమె మౌనం అలా కొనసాగుతూనే ఉన్నాయి. నా కా పరిసరాలు బాగా సౌఖ్యంగా అనిపించక నా గదిలో కొచ్చేశాను. అయిదునిమిషాలన్నా కాలేదు. ఆ సమయంలో గోమతికి దూరంగా ఉండాలనిపించలేదు.

అంత ఎత్తులో నిలబడి చూసినా చూస్తూ తన విశాలమైన కళ్ళతో తన ప్రశ్నలను వ్యక్తం చేసే ఆనాటి గోమతి—జారి గోమతిలా [illegible] ఒదిగి కూర్చున్న [illegible] పోవడం లేదు.

"ఎందుకు? ఎందుకిలా జరిగింది?"

'అయ్యో, చంద్రా! నీకు క్రొత్త బట్టలు లేవా? నే నిస్తాలే, వేసుకుందువు గాని' అని నా కన్నీళ్ళు తుడిచిన ఆ లేతపిల్లకు నేనేమీ చేయలేనా?

ఆలోచిస్తూ వంటింట్లోకి వెళ్ళాను. వంటామెచేత నాలుగు గ్లాసుల గ్రేప్ జ్యూస్ తయారు చేయించి, అవి తీసుకొని హాల్లోకి వచ్చాను.

నేను వచ్చేసరికి ఈ మారు గోమతి అమ్మతో మాట్లాడుతోంది. ఇక దాచుకోలేక, ఆమే మొదలెట్టిందో లేక మా అమ్మ ఓపికే ఆమెచేత తన స్వీయకథనం చెప్పించేలా చేసిందో

# కెప్లర్

"బాగా చదివే మనిషి కోసం ఓ వంద సంవత్సరాలు ఆగడం మంచిది. ఎందుకంటే భగవంతుడు ఓ అన్వేషకుని కోసం ఆరు వేల సంవత్సరాలు ఆగాడు!"

ఈ విధంగా కెప్లర్ గ్రహాల చలనాన్ని గురించి సూత్రీకరణ చేశాడు. 1618 లో తన సిద్ధాంతాలను వెల్లడి చేసినప్పుడు అవి అంతగా ప్రాముఖ్యం పొందలేదు. . . అవి అప్పటి మత నమ్మకా



లకు వ్యతిరేకంగా ఉన్నాయని తెలుసు. అప్పటికే కోపర్నికస్ గ్రహాలన్నింటికీ సూర్యుడు కేంద్రమనే సిద్ధాంతాన్ని ప్రచురించగా, కెప్లర్ దానితో ఏకీభవించాడు.

అయితే, అంతటితో కెప్లర్ ఆగలేదు. ఆ దినాలలో 'వర్తులాలు' అన్ని ఆకారాల లోనికీ పరిపూర్ణమైనవని జనం నమ్మేవారు. పవిత్రమైన సృష్టి అంతా ఈ వర్తులాల లోనే ఇమిడి ఉందని వారి నమ్మకం. అయితే, కెప్లర్ మొదటిసారిగా గ్రహాలు ఖచ్చితమైన వృత్తాలలో చలించడం లేదని కనుగొన్నాడు. రెండు శతాబ్దాల తరువాత చిన్న సవరణలతో కెప్లర్ సిద్ధాంతాలను ఏకీభవించడం జరిగింది.

కెప్లర్ దక్షిణ జర్మనీలోని వీల్ పట్టణంలో 1571 లో జన్మించాడు. చిన్నతనంలో మశూచి వల్ల కళ్ళు బాగా దెబ్బతిన్నాయి. తండ్రి తాగుబోతు సైనికుడు. తల్లి మతి స్థిమితం లేని అర్భకురాలు. ఇన్ని అవాంతరాలతోనూ బాగా చదువుకుని మత సంస్థలో శిక్షణకు కెప్లర్ ఎన్నికయినాడు. తరవాత సైన్సు లెక్కల మీది ప్రేమతో మతాచార్య పదవికి స్వస్తి చెప్పి, గ్రాజ్ విశ్వవిద్యాలయంలో భగోళశాస్త్ర అధ్యాపక పదవిని చేపట్టాడు.

ప్రేగ్ పట్టణంలో 1592 లో నక్షత్రాలను లెక్కించి, గుర్తించిన బ్రాహేతో పరిచయ మయింది. బ్రాహే తరవాత కెప్లర్ 228 కొత్త నక్షత్రాలను పరిశీలించడం జరిగింది.

కెప్లర్ గ్రహాలన్నీ సూర్యుని చుట్టూ కోడిగ్రుడ్డు ఆకృతిలో చలిస్తాయని చెప్పడమే కాక, గ్రహాలు తమ పరిధిలో చలిస్తున్నప్పుడు తమ వేగాన్ని మార్చుకుంటాయనీ, సూర్యునికి గ్రహాలు దగ్గరగా వచ్చినప్పుడు వాటి వేగం పెరుగుతుందని కనిపెట్టాడు. ప్రతి గ్రహమూ ఓ సారి సూర్యుని చుట్టూ చుట్టి రావడానికి ఎంతెంత సమయాలు తీసుకుంటాయో లెక్కలు కట్టాడు.

ఇంతేగాక కెప్లర్ కాంతిని గురించీ, కటకాల గురించీ పరిశోధించాడు. ఈ నాటి టెలిస్కోప్‌కు పునాది వేసిన వాడు కెప్లర్.

అన్ని రంగాలలో కృషి చేసిన కెప్లర్ 1630 లో తనువు చాలించాడు.

రచన, చిత్రం:

**రుక్మిణి**

నాకు తెలియదుగాని, వాళ్ళ మాటల్లో తాము నమ్ముకున్న పొలాం పోగొట్టుకుని పేద వారయ్యారనే షాక్‌తో, కృష్ణారెడ్డి పోయారనే సంగతి మాత్రం తెలుస్తూంది.

"నేను అనేదాన్ని- ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇద్దరి పేరున వాళ్ళ పెళ్ళికి కొంత డబ్బు బాంకులో వేయమని. ఆయన వినేవాడు కాదు."

"డబ్బు నలా ఇనప్పెట్టెలో దాచకూడదు, లక్ష్మి, ఆ డబ్బునే పొలాలమీద పెడితే ధాన్యలక్ష్మి మనింటికి వొస్తుంది. ఎందరి కడుపులు నింపుతుంది అని." ఆమె చెంపలమీదుగా పాత స్మృతులతో కన్నీళ్ళు జారిపోతున్నాయి.

'నిజమే.' ఆయనలో అంత ఆస్తి ఉన్న అహంకారం ఉండేదికాదు. నలుగురికీ సహాయపడే తత్త్వం ఆయనది. డబ్బులేని వాళ్ళను కించపరిచే వాళ్ళు కూడా కాదు. నాన్నగారు ఆయనను చూడడానికి వెళ్ళేటప్పుడు ఎంత జబ్బులో ఉన్నా లేవడానికి ప్రయత్నించేవారు. ఆ రూములో ఆడవాళ్ళు కూడా నాన్నగారు వెళ్ళగానే మర్యాదగా ఒక్రపక్క ఒదిగి నిశ్శబ్దంగా ఉండేవాళ్ళే గాని, మిగతా సిరిగల ఇళ్ళలో లాగ దర్పం ప్రదర్శించే వాళ్ళు కాదు.

"ఆనాడు ఆయన నేను చెప్పిన మాట విని ఉంటే ఈనాడు ఈ పిల్లలు ఇంత అనాథలై ఉండేవాళ్ళు కారు."

"అమ్మా!" వారిస్తున్నట్టు అంది గోమతి.

"చెప్పనీ, తల్లీ. చెప్పకపోతే నా గుండె పగిలిపోయేలా ఉంది. ఇంత విషాదాన్ని గుండెల్లో దాచుకుని ఇంకా గంభీరంగా ఉండడం నాచేత నయ్యేపనేనా—చెప్పమ్మా !"

చేతిలో గ్రేప్ జూస్ అందించే నిమిత్తం గోమతి ప్రక్కగా నిలబడ్డాను. ఆమె తన విశాలమైన కళ్ళెత్తి నావైపు చూచింది. ఆ కళ్ళలో పన్నటి నీటిపార.

ఉలిక్కిపడ్డాను.

"మా మరిదీవాళ్ళు..." సగంలోనే ఆగిపోయింది అమ్మ.

"వాళ్ళ కేమమ్మా. తెలివిగలవాళ్ళు. నాలుగు రకాల ఆస్తులు చేసి పెట్టుకున్నారు. మద్రాసులో హోటలుంది. నెల్లూరులో సినిమా హాలుంది. బాంకులో డబ్బుంది. ఈయనలాగ పొలాలను నమ్ముకున్నారా?" ఆఖరు మాటంటు న్నప్పుడు భర్తఎడల సానుభూతితోనో, లేక తమ ప్రస్తుత దీనస్థితితోనో ఆమె కంఠం ఆర్ద్రమయింది.

"బాధపడకు, లక్ష్మీదేవమ్మా. ఆయనగారిట్టుకు అలా జరుగుతుందని కలగన్నారా?"

నా కంతా అయోమయంగా ఉంది. ఏదో నష్టంలో మొత్తం ఆస్తిని పోగొట్టుకునేంత చిన్న ఆస్తికాదు వాళ్ళది.

పన్నెండేళ్ళనాటి ఒక రోజు నాకింకా గుర్తుంది. గోమతి వాళ్ళ నాన్నగారితో పాటు సరదాపడి నేను, గోమతి వాళ్ళ పొలాలు చూడ్డాని కెళ్ళాము. కొబ్బరి నీళ్ళు తాగుతూ, ఏపుగా ఎదిగిన వరితో ఆడుకుంటూ, మొక్క జొన్న కంకులు తెంపుతూ పొలాం కడ్డంగా వెళుతూనే ఉన్నాము. రెండు మూడు పల్లెటూళ్ళు దాటాక ఆ చల్లటి సాయం సంధ్యలో కూడా అలసి కూర్చుండి పోయాను. "ఇంకా ఎంత దూరం?"

గలగలా నవ్వింది గోమతి.

"అప్పుడే ! ఇంకా సగమైనా రాలేదు మనం."

*   *   *

నా కంటి కొసలనుండి గోమతి అమ్మ నిలుచున్న కూతుర్ని చెయ్యి పట్టుకుని లాగి కూర్చో పెట్టుకోవడం కనిపించి ఇటు తిరిగాను.

"ఈ పిల్లమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నా రాయన! మన గోమతి ఏ ఇంట కాలు పెడితే ఆ ఇంట లక్ష్మి వెలుస్తుందే అనేవారు. ఈ రోజు మా గోమతిని చేసుకుంటామని ఎవ్వరూ ముందుకు రావడం లేదమ్మా." ఆమె వెక్కి వెక్కి ఏడ్వసాగింది. ఏడుస్తూ ఏడుస్తూనే గోమతిని చప్పున గుండెల కదుముకుంది.

"ఇప్పు డీ పిల్లను ఏం చేసేది? నర్సుగా బ్రతుకుతానంటుంది. నా కడుపులో చిచ్చుపెట్టి..." ఇక మరి మాట్లాడలేనట్టు పళ్ళతో పెదాలు కరుచుకుంది. అంత బిగబట్టినా ఆ పెదాలు అదురుతూనే ఉన్నాయి. గోమతి మాత్రం రాయిలా తల్లి కౌగిలిలో అలాగే ఉండిపోయింది. వాళ్ళ ప్రక్కన ఉంచిన గ్రేప్ జూస్ గ్లాసు లోని ద్రవం నిశ్చలంగా ఉంది.

'షోకేస్'లోని బొమ్మలు సర్దుతున్నట్టు నటిస్తూ వాళ్ళ మాటలు వింటూ అంతా గమనిస్తున్న నేను అంతటి విషాదాన్ని భరించలేక పోయాను. ఆమెను ఆ బాధ నుండి తప్పించడానికి నేను టాపిక్ మార్చే ఉద్దేశంతో ఇటు తిరిగి "విజయ ఏం చదువుతోందిప్పుడు?" అని అడిగిన నా ప్రశ్నకూడా ఆమె నమితంగా బాధించినట్లుంది.

"ఇంకా ఏం చదవుతుంది, నాయనా! అందరి చదువులూ ఆయనతోనే అగి పోయాయి. ఆ పిల్లలూ పస్తున్నాయి చదవలేరే...."

మరి ఆమెను ఓదార్చే భాష నా దగ్గర లేదు. ఈ విషయంలో మగవాళ్ళకంటే ఆడవాళ్ళ గుండె పెద్దదేమో! అమ్మ మళ్ళా అడిగింది!

"ఇంట్లో ఫర్నిచర్ లేదు.."

"కొత్తల పెట్టాలి సగానికి అమ్ము పోయింది." నిర్లిప్తంగా అంది ఆమె.

"మరి మీరు చాలా మంది అప్ప ఉండే వాళ్ళు కదా, లక్ష్మీదేవమ్మా!" చెప్పేయిన వాళ్ళ కథలు తెలుసు కోవాలనే కుతూహలం అమ్మ కళ్ళలోనూ కన్పిస్తూంది.

"అవునమ్మా! అందరిని అప్పులనే అనుకున్నాను. కాని, అందరూ పిచ్చి స్వార్థపరులయ్యారు. తలా ఒక పిడ, రెండాండలో అయితే ఇవ్వగలం గానీ, ఎల్లకాలం ఎవరు పోషిస్తారన్నారు. కొనకు సిగ్గు విడిచి గోమతి పెళ్ళయినా అందరూ కలిసి చెయ్యమని అడిగాను. అందరూ తప్పుకున్నారమ్మా." అప్పుడప్పుడే ఆరుతున్న కళ్ళలో మరలా తడి.

"అమ్మా!" ఆగింది గోమతి. ఎగసి పడుతున్న ఏడుపు అదుపులో పెట్టు కుంటూ మళ్ళీ అంది: "ప్రయోజనం లేని మాటలతో అమెను విసిగిస్తున్నావు నువ్వు. మన జీవితాలు నడిచేది మాయి కోవాలి గనీ...."

'చంద్రా!'అని నోరారా పిలిచే గోమతి మూగగా ఇలా ఉండ ఉన్నాయను నేను బాధ పడ్డాను. కానీ, ఆమె నోరు విప్పి మాట్లాడిన ఈ ఒక్కమాట చాలు— ఆమె మౌనానికి అర్థం చెప్పడానికి. నా హృదయం నిండా గోమతి చోటు చేసుకో సాగింది.

కొన్ని సంవత్సరాల క్రితం గోమతి ఇంట్లో అద్దాల బీరువాలో బొమ్మలన్నీ మాయమయిన రన బీరువాలోకి ...



# విశ్వకళానికేతన్

హైదరాబాదులోని ఉత్సాహవంతులు కొందరు కలిసి ఇటీవల విశ్వకళానికేతన్ అనే సంస్థను ఏర్పాటు చేసుకొన్నారు.

సభకు మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి హాజరైనారు. కార్య క్రమానికి జ. జె శ్రీ కె. విజయరామారావు అధ్యక్షత వహించారు. సంస్థ నిర్వాహకులు శ్రీ వి, ఎ, శర్మ స్వాగతం పలికారు.

శ్రీమతి లక్ష్మీదేవి దీపారాధనచేసి సంస్థను ఆశీర్వదించారు.

కార్యనిర్వాహకులు శ్రీ సి. శ్రీహరిరావు వందనసమర్పణ చేశారు.

సభానంతరం సభ్యులు ఎస్. సి. టి. చారి "సుందర కాండ" గానం చేశారు పిమ్మట విశ్వకళానికేతన్ సభ్యులచే "జీవన్మృతుడు" నాటిక ప్రదర్శించబడింది.

బొమ్మనే పై శాపమూ ఆ రాయి కనో, అయిన కోరిక కలిగింది. ఈనాడు ఆ బొమ్మలు వనాయమ్మె తనింటికి తీసుకపోయినా, ఆ పిల్ల ఆ బొమ్మలు పోగొట్టుకుంది. ఈనాడు తను బొమ్మలు సంపాదించుకున్నాడు.

'పోనీ తీసుకోలే, చంద్రా' అని తన ప్రియమైన బొమ్మను త్యాగం చేయ బోయిన ఆనాటి గోమతికి ఈనాడు తనేమీ చేయలేడా? గోమతికి తనేమైనా చేయాలంటే అసలు వాళ్ళ కథతెలియాలి. వాళ్ళు ఆస్తి ఎందుకు పోగొట్టుకున్నారో అర్థం కావాలి. ఇంతవరకు ప్రేక్షకుడుగా, శ్రోతగా ఉండిపోయిన తను అక్కడి నుండి కదిలి గోమతి అమ్మ ప్రక్కగా వెళ్ళి కూర్చున్నాడు.

"మీరు బాధ పడకపోతే అసలు పొలం ఎలా పోయిందో తెలుసుకోవాలని ఉందమ్మా."

ఆమె ఇక ఏదీ దాచుకోలేంచుకోలే నట్టుంది. వెంటనే చెప్పింది. "లాండ్ సీలింగ్ అట నట, సోయనా— అదే మా కొంప ముంచింది."

నేను నివ్వెర పోయాను. ఇంతవరకు ఆ ఊహ రానేలేదు.

గబగబ ఆలోచించాను. విజయ, గోమతి ఎదిగిన ఆడపిల్లలు. వాళ్ళకు ఆస్తిలో వాటా లేదు. తరువాత, మధు ఇంకా మైనారిటీ తీరని పసిపిల్లలు. అందుకే వాళ్ళకు ఆస్తిలో హక్కు లేదు. కానీ, మినిమమ్ కృష్ణారెడ్డికైనా ఇరవై రెండు ఎకరాలు మిగలాలి. ఏదేమయింది! అదే ప్రశ్న అడిగాను నేను.

"ఇల్లు అమ్మినప్పుడు ఏదో రెండు లక్షలు అప్పుచేసి పెంచుకొన్నారు, నాయనా. ఆ రెండు లక్షలు తీరే ఉపాయం కన్పించ లేదు. ఎక్కడ డబ్బూ పొలంమీద ఖర్చు లకే సరిపోయేది. కూలీలకు ఇంతా కలిపితే ముప్పాతిక ఖర్చులకు పోను, పాతికే మిగిలేది. మా రోజులా ఇవి! అందుకే పాతిక ఎకరాలు అమ్మేసి అప్పు కట్టేశారు. కానీ, ఏదేదో రూలట. ఆ చట్టం అమలు జరిపిన తర్వాత అమ్మిన పొలం లెక్కలోకి రాదటగా. నాకేం తెలుస్తాయి అవన్నీ. అందుకే మేము అదనప్పు రిజిస్ట్రేషన్ చేశామని మిగిలిందంతా తీసేసుకున్నారు."

ఆమె మొదలెట్టినప్పుడే నా కంతా అర్థమయిపోయింది.

ఈ గవర్నమెంటు భూపరిమితి చట్టం అమలు తాలూకు ఆశయం గొప్పదే కానీ, దాని తాలూకు గుడ్డి అవ దం చాలా మంది మీద దెబ్బతీస్తూంది. ఎదిగిన కూతుళ్ళకు ఆస్తిలో భాగం ఎందుకుండకూడదు? వాళ్ళకు మాత్రం ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం లేదా? మైనర్‌గా ఉన్న కొడుకులు మేజర్లు కారా? పోనీ పుట్టని బిడ్డలను పుట్ట కుండా ఆపుకోవచ్చు. పుట్టేసిన బిడ్డలను ఏం చేయాలి? వాళ్ళ భవిష్యత్తును ఆపాలా? పొలాలు ఉండీ అప్పులున్న వాళ్ళ సంగతేమిటి? పొలంతోపాటు లక్షలతో బిజినెస్ చేస్తున్న వాళ్ళ మాటేమిటి? ఆమె తను చెప్పాల్సింది చెప్పేలోపలే నా మెదడుతో ఇన్ని సంఘర్షణలు.

నేను తేరుకోక ముందే మా అన్న కొడుకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. 'బాబాయ్, వరకట్న నిషేధం గురించి రేపు మా స్కూల్లో ఉపన్యాసం ఇవ్వాలి. కాస్త చెప్పవూ?' అలా సుడిగాలిలా వచ్చిన వాడు క్రొత్త వాళ్ళను చూసి చప్పున సిగ్గుపడి నా రూములోకి పరుగెత్తాడు. గోమతి అమ్మకు ఏం పరిష్కారం చూపిం చాలో బోధపడని నేను నిశ్శబ్దంగావాణ్ణను సరించాను.

కొన్ని సంవత్సరాల క్రితం నా బాల్యం కోమా నే నిదే కట్నాల నిషేధం గురించి ఉపన్యసించాను. మరలా అన్న కొడుకు ఉపన్యసించ బోతున్నాడు. రేపు వాడ మనుమడు—ఎల్లుండి వాడి కొడుకు. కానీ, ఈ వ్యవస్థ మారడం లేదు. మారని ఈ వ్యవస్థను పట్టుకుని వేలాడేకంటే స్త్రీకి కూడా కొంత ఆర్థిక స్వాతంత్ర్య మిచ్చి, ఆస్తిలో హక్కు కల్పిస్తే స్త్రీ ఇంత ఆటబొమ్మగా ఆనాడు చూడబడదేమో!

నేను ఆలోచనల నుంచి తేరుకోక ముందే నా ప్రక్కన పడిన నీడకు చటుక్కున తలెత్తి చూశాను— నా ప్రక్కన గోమతి, కొన్ని సంవత్సరాల నా మధుర స్మృతి. ఏదో చెప్పాలనే ప్రయత్నంతో సంకోచంగా నావైపు చూస్తూంది. నేను తేరుకున్నాను. ధైర్యం తెచ్చుకున్నాను. మెల్లగా అన్నాను:

"మీ నాన్నగారు పోవడం... మీ దురదృష్టానికి...సారీ, గోమతీ." నా వాక్య నిర్మాణం నాకే అసహ్యమనిపించింది.

"ఒక రకంగా మేము అదృష్ట వంతులమే ! మా అమ్మ మా కింకా మిగిలింది." ఆమె కంఠంలో ఏమాత్రం తొట్రుపాటు లేదు. కానీ, కళ్ళ కొనల చెదిరిన పాదరసంలా నీటి బిందువులు. 'వెళ్ళొస్తాను.' ఆమె పెదాలు పొడి ఎండి.

వాకిటి బయట గోమతి తల్లి గొంతు కాస్త పెంచగా విన్పిస్తూంది.

'డాక్టర్‌గారి దగ్గరకు మా బంధువు లెంతోమంది బహుశః వస్తూ ఉండచ్చు. మే మింత హీనస్థితిలో ఉన్నట్టు వాళ్ళకు తెలియడం నా కిష్టం లేదు. మే మిక్కడకు ఈ పనిమీద వచ్చి నట్టు దయచేసి ఎవ్వరితో చెప్పకండి."

నేను గోమతితో పాటు గది దాటే సరికి ఆమె ముకుళిత హస్తాలు నా కంట పడ్డాయి.

గోమతి అమ్మకు నమస్కరించి వడిగా ముందు గది దాటేసింది. ఆమె వెళ్ళి పోతూంది. నా కందనంత దూరం నిశ్శబ్దంగా వెళ్ళిపోతూంది.

నాకు గోమతి కావాలి. "పోనీ తీసు కోలే, చంద్రా" అని తన ప్రియమైన బొమ్మను నా కిచ్చేసిన గోమతి నాకు కావాలి. నా హృదయం పేటికలో ఇంతవరకు సజీవంగా నిలిచిపోయిన నా చిన్ననాటి స్నేహితురాలు సంపూర్ణంగా నాకు కావాలి.

సిరిలో పుట్టి, సిరిలో పెరిగి, ఈనాడు నాముందు దైన్యంగా నిలుచున్న నా ప్రియమైన గోమతి మరలా సిరిలోకి రావాలి.

"నేను గోమతిని పెళ్ళి చేసు కోవాలి." ఈ మాట ఇప్పుడు తను అంటే అమ్మ సురుకుమీద పోసు కుంటుందేమో ! కానీ, గోమతి అమ్మ కళ్ళలో వెలుగురేఖ జాలి పడదూ? గోమతి ముఖాన్ని విషాదపు పొర వదిలిపోదూ!

కానీ, తను గోమతిని పెళ్ళి చేసుకో గానే లక్ష్మీదేవమ్మ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా ? విజయకు నాలాంటివాడే మరొకడు దొరుకుతాడని గ్యారంటీ కావాలి. మధు, తరువాత పెరిగి పెద్దవాళ్ళయి ప్రయోజకులవుతారనే ధైర్యం కావాలి. తను ఆర్థికావసరాలు తీరే ఉపాయం కావాలి.

అందుకే ఆమె సమస్యలకు పరిష్కారం గోమతి పెళ్ళి ఒక్కటే కాదు. ఆమెకు జరగాల్సిన న్యాయం చట్టబద్ధంగా జరగాలి.

కానీ, ఎలా ? ఎలా ?

* * *

"ఇక లోపలకు రారా, చంద్రశేఖర్." అమ్మ పిలుపుకు తేరుకున్నాను. గోమతి గేటు దాటేస్తూంది.

ఆకాశం తాలూకు ఆలోచనల నుండి వాస్తవంలో కొచ్చాను.

'ఇప్పుడు నేను చేయవలసిం దేమిటని?'

గోమతి వెడల్పా విశాలమైన మా గేటు తలుపులు మూసుకుంటున్నాయి. గట్టిగా పిలిచాను.

"గోమతీ !"

గోమతి ఆగింది. వెనక్కు తిరిగింది. *

